కథ :

# తీర్మానం

కె. రాంమోహన్‌రాజు

రామయ్య షావుకారు సంతృప్తిగా తలాడించాడు వేలిముద్రవేసిన నర్సయ్యను చూసి. అతని తమ్ముడు వెంకన్నగూడ పక్కనేవున్నాడు. వాండ్లచేతిలో వెయ్యి రూపాయలు పెట్టి

"సరిగ్గ ఎంచుకోండ్లి అందరిముందల్నే" అన్నాడు. మెత్తటి పరుపులమీద కూచున్న రామయ్యషావుకారు పెద్దకుండమీద చిన్నకుండ పెడితే ఎలావుంటుందో అలావున్నాడు. మెడలో ఎర్రదారానికి వేలాడుతున్న తెల్లని వెండి లింగంకాయ బొర్రమీద అని విశ్రాంతి తీసుకుంటోంది. చెవితమ్మెలకు రెండుపోగులు. నుదుట అడ్డంగా విభూతిపెండెకట్లు. బోడిగుండు.

అతని ఎదురుగా బండారు నర్సయ్య, వెంకన్న లిద్దరూ నిలబడి రూపాయలు లెక్కపెట్టుకుంటున్నారు. ఇద్దరూ అన్నదమ్ములు రైతులు ఆరెకరాల పిత్రార్జితపు మాగాణివున్నది. తాతలనాడు కట్టిన పెంకుటిల్లు ఒకటీ, ఈమధ్యనే దానినానుకునికట్టిన రెండు విట్లాళగడ్డికప్పుగుడిసే వాళ్లఆస్తి. అదంతా ఉమ్మడిఆస్తే. నర్సయ్యకి యాభై ఐదేళ్లు, వెంకన్నకి నలభైఏళ్లువచ్చినా వాండ్ల పిల్లలు పెళ్ళీడుకి వచ్చినా కలిసే ఉంటున్నారు వేరుపడటం వాళ్లవంశంలోనే లేదు. ఇప్పుడు విత్తనాలకి ఎరువులకి అవసరమై షావుకారుదగ్గర అప్పుతీసుకుంటున్నారు. ప్రామిసరీనోటుమీద సంతకం నర్సయ్యదే ఐనా అప్పుతీర్చే బాధ్యత అన్నదమ్ములిద్దరిదీ.

అగడిలోనే పక్కకు పెద్దబల్లమీద పట్వారీ వెంకటేశ్వర్రావు, మాలీపటేలు నర్సరాజు కూచునివున్నారు. ఇద్దరికీ కోరమీసాలు, జుంపాలజుట్టు. ఇద్దరి మొహాల మీదా తిరుచూర్ణం నామాలున్నాయి.

నర్సయ్య వెంకన్న లిద్దరూ డబ్బు లెక్కపెట్టుకుని "సరిగనే ఉన్నదయ్యా" అని చేతులుజోడించి దండంపెడుతూ "ఇగ పెలవిస్తరా?" అని షావుకారినీ, పటేలు పట్వారీలనీ కలిపిఅడిగారు. షావుకారు తలవూపి "పోండ్రి ఇంకేంది? పైసలు చేతులబడె ఆగుతరా?" అన్నాడు చమత్కారంగా మాట్లాడుతున్నాననుకుని. ఆ చమత్కారం చదువురాని రైతులకి అర్థంకాక బయటికినడిచారు నవ్వుకుంటానే, వాండ్లు వెళ్ళిపోగానే పట్వారీ వెంకటేశ్వర్రావు అన్నాడు.

"షావుకారీ! నీపనంత అయిపోయేదాక మమ్ములనిట్నే కూసుండబెడ్తవా?"

షావుకారు చిరునవ్వునవ్వాడు. "తొందరెందుకండీ పంతులుగారు! మనం జర నిమ్మళంగ మాట్లాడుకుందామని మిమ్ముల ఆపినగని- నాకేంపంబురమా?" అన్నాడు.

"తొందరగ వ్యవహారం పైసలజెయ్యి మేంబోవాలె" నర్సరాజు చిరాగ్గా అన్నాడు.

"సరె జెప్పుండ్రి ఏంజెయ్యమంటరు?" షావుకారు సర్దుకునికూచుంటూ అన్నాడు.

"మమ్ముల అడుగుతున్నావేమయా? పనినీదామాదా! పట్టకాయితాలు తయారు గావాల్నంటె ఖర్చుగాదా. తహసీల్ దఫ్తర్ల నీ సుట్టమున్నడనుకుంటానవా? మూడు వెయిల ఖర్చున్నది. ఇగ ఆతర్వాత మాకిచ్చేది ఏమిస్తవో ఇయ్యి. వట్టిగనే అయితయా పనులు?" వెంకటేశ్వర్రావు అన్నాడు.

షావుకారు మిడిగుడ్లువేశాడు "మూడువెయిలా?"

"ఏమయో నోరుదెరుస్తున్నవు? పావుతక్కువ పదెకరాలు జమీన్‌దొబ్బుతుంట మూడువెయిలు ఖర్చుబెట్టమంటె ప్రాణంబోతున్నది! అదే జమీను కొంటె ఎంతయితదో ఎర్కేనా?"

"పైసలున్నప్పుడుగద కొనటొయ్యేది. గిప్పుడు ఈ పైసల్లేనికాలాన గంతరఖం నేను యాన్నుంచిదేవాలె?"

వింటున్న నర్సరాజుకి చిరాకు ముంచుకొచ్చింది. "సరె- ఈమాటజెప్పటం కోసమేనా రెండుగడియల్నుంచి కూసుండబెట్టినవు. లేకిముండకొడుకులొర్రినట్టు ఊకె పైసల్లేవు పైసల్లేవుఅని ఎందుకయా అంటవు? నీదగ్గరేమున్నదో ఎంతున్నదో మాకెర్కలేదా? నీకు ముద్దిలేస్తున్నదాలేదా జెప్పరాదు! అదే బూమి ఇంకోనికి దఖల్‌జేస్తె మాకుపైసలురావా?" కోపంగాఅన్నాడు.

షావుకారు పరుపుమీదినుంచి కొంచెంముందుకు వంగబోయాడు కానీ బొర్ర ఉండటంవల్ల వీలుకాలేదు. వీలైనంతవరకేవంగి రెండుచేతులు జోడించి "అయ్యో కోప్పడకుండ్రి. ఎర్రికోమటోనిమీద ఎగిరేంలాభం! నేనొక్కటంట కోపంరాదుగద" అని నర్సరాజు మొహంచూసి కోపంరాదని నిర్ధారించుకున్నట్టు మళ్ళీఅన్నాడు. "అది మాగానిభూమైతె మీరన్నట్టు మూడువెయిలుగాదు పైన ఇంకో పదిరూపాయలు

కర్పయినా ఫికరులేదు. అదికెలుకబూమి. ఎక్కన్నో శివార్లల్లఉన్నది. దాన్నిండ తుప్పలున్నయి. రొండుమూడు రాళ్లగుట్టలున్నయి. అవన్ని తర్వాత సాపుజేయించుకోవాలెగద, నీటిపారుకం లేనేలేదాయె. బాయిదీపియ్యాలె. ఇసుమంటి దానికి ఇంత ముల్లె పొయ్యాల్నా ? న్యాయంజెప్పుండ్రి. మీరుగనుక న్యాయమంటె అన్నంతఇస్త. ఇయ్యకపోయినా నా చెప్పులుబిండి తీస్కపొయ్యే అజాదు మీకున్నది. మనమేం ఇయ్యాల గలిసినోల్లంగాము. మ సోపతి- మనయవారాలు మీకు దెలువకుంటెగద నేను జెప్పాలె"

వెంకటేశ్వర్రావు సర్పరాజు మొహంచూశాడు. సర్పరాజు కోపానికొచ్చాడు

"ఈ ఇచ్చకాలు బందుజేసి అసలుసంగతి మాట్లాడు. లేకుంటె ఊకో. నీతోటి కానిపోనిమాటలు మాట్లాడుకుంట కూసుంటానికి మాకేం పనిలేదనుకున్నవా ?" అని లేచి "నడవవయ్యపోదాం! పీసుకోపటోనితోటి ఏందిముచ్చట్లు ?" అన్నాడు వెంకటేశ్వర్రావుతో.

షావుకారు గబుక్కున కొండమీంచి రాయిదొర్లినట్టు లేచినిలబడి గుమ్మాని కడ్డం నిలబడ్డాడు. గుమ్మంనిండా షావుకారే నిండుకోవటంవల్ల సర్పరాజుకి సందులేక ఆగిపోయాడు. షావుకారు సర్పరాజు చేతులుపట్టుకుని "అయ్యా మీరుపెద్దలు. కులంలోనైతేనేమి, అధికారంలోనైతేనేమి తమరు నాకన్న మించినోళ్లు. మీముందట నాతెలివెంత? నామీద మీక్కోపంవస్తె నేనుబతుకుతనా ? ఇప్పుడేమికార్యమో సెల వియ్యండ్రి. చెయ్యకపోతె అడుగుండ్రి" అన్నారు.

"మరైతె మూడువెయిలిస్తవా ?" వెంకటేశ్వర్రావు అన్నాడు.

"మీరు తప్పదంటె అట్లనేఇస్త"

"ఇయ్యమనేగదనయా అనేది" సర్పరాజు విసుక్కున్నాడు. షావుకారు గుమ్మంలోంచికదిలి లోపలికి వెళ్ళాడు. సర్పరాజు మళ్లీ బల్లమీదకూచున్నాడు. పది నిముషాలైనా షావుకారు లోపల్నుంచిరాలేదు.

"ఇంకా రాదేందయ్య!" వెంకటేశ్వర్రావు చిరాగ్గా అన్నాడు.

"పైసలియ్యాల్నంటె పాణంబోతున్నది వీనికి" సర్పరాజు అన్నాడు.

"ఐనా మరి మనకు వీనితోని పనివున్నదిగద. కొంచెం ఓపికగుండాలెగని ఉరకులు బెడితె ఎట్లనయా ?" వెంకటేశ్వర్రావు సర్పరాజుని మందలించాడు.

"ఆఁ ఏమన్నదని గౌరవం టోగొట్టుకుంటమా? ఊళ్లోమనలగాదని ఏడే జేస్తరు?" సర్పరాజు కోరమీసంమీద చెయ్యివేశాడు. లోపల్నుంచి షావుకారు డబ్బు తీసుకునివచ్చాడు.

"ఆ పరమశివునికి గూడ ఇష్టమే ఉన్నట్టున్నది ఈ ధర. గల్లాల సరీగ్గమూడు వెయిలే ఉన్నయి." అన్నాడు డబ్బు సర్పరాజుకిస్తూ.

"మరి మా సంగతేంది?" వెంకటేశ్వర్రావు అన్నాడు.

"పనిగానియ్యివిరి పీ సొమ్ము నేమంచుకుంటనా?" అన్నాడు షావుకారు.

* * *

బండారు సర్పయ్యకు అకస్మాత్తుగా ప్రాణంమీదికి ముంచుకొచ్చింది. అతని కింతకుముందు ఏజబ్బూచేసిందిలేదు. ఈరోజు తెల్లారేసరికే హఠాత్తుగా ఈఉపద్రవం వచ్చిపడింది. మనిషి మంచందిగి రెండడుగులు వేసినవాడల్లా అమాంతం విరుచుకుని పడ్డాడు. కాళ్లూ చేతులూ కొంకర్లుపోయాయి. అందరూ ఏమయింది ఏమయిందని హడావిడి చేసేలోపలే మనిషి నిలువుగుడ్లువేశాడు. నోటివెంట సన్నని ధారగా చొంగ కారుతోంది. ఆదరా బాదరా పడుకోబెట్టి మంచినూనెతెచ్చి కాళ్లకీ చేతులకీ రాసి మర్దనా చేశారు. కంఠరాలు పామిసరిచేశారు. అప్పటికి గూడా లాభంలేకపోయింది. కొంకర్లు తిరగటం ఆగిపోయిందిగాని కాళ్లుచేతులు పడిపోయాయి. గురకలాంటి శ్వాసతప్ప మనిషిలో చలనంలేదు. నాటువైద్యుడువచ్చి నాడిచూసి "ఇంకో గంటో గంటన్నరో" అన్నాక ఇంటిముందు గడ్డిపరిచి దాన్లో చాపవేసి సర్పయ్యను పడుకోబెట్టారు.

ఉదయం పదిగంటలు దాటింది. ఎండ చింతచెట్టునీడని చీల్చుకురావాలని ప్రయత్నంచేస్తోంది. ఆనీడన చల్లగాపడుకున్న సర్పయ్యకళ్ళు గాజుకళ్లుపడ్డాయి, పైకి విశాలాకాశంలోకి చూస్తున్నాడు. చింతచెట్టు జాలిగా అతనిమీదికి వంగింది. ఇంటిముందు నడుంఎత్తున్న రాళ్ళగోడ అవతల ఊరిజనం నిలబడిచూస్తున్నారు. పరిచయస్తులూ, ఊళ్ళోనిబంధువులూ సర్పయ్య మరణశయ్యచుట్టూ కూచున్నారు. తమ్ముడు వెంకన్న చేతులుకట్టుకుని నిశ్శబ్దంగా కన్నీళ్ళుకారుస్తూ కాళ్ళవైపు నిలబడి అన్ననిచూస్తున్నాడు. ఇంటివసారాలో ఆడవాళ్లూ పిల్లలూ గట్టిగాఏడుస్తున్నారు ఒకళ్ళనొకళ్ళు కావిలించుకుని. సర్పయ్య మరణశయ్యమీద ఏంఆలోచిస్తున్నాడో తెలీదు. అతడికి అసలు ఆలోచించేశక్తివుందో నశించిందోగూడా తెలీదు. కానీ ఆలోచిస్తే, మాత్రం ఇంకా పెళ్ళిళ్లుకాని ఆడపిల్లలగూర్చి, వంశంలో మొట్టమొదటిసారి షావుకారు

దగ్గరచేసిన వెయ్యిరూపాయల అప్పుగూర్చి. తాను జీవితంలో సాధించాలనుకుని సాధించలేకపోయిన అనేక విషయాలగూర్చి ఆలోచిస్తూవుంటాడనేది సత్యం.

ఆ సమయంలో షావుకారురామయ్య అక్కడికి వచ్చారు. అతడిచేతిలో దస్త్రం వుంది. అతన్ని అక్కడచూడగానే కొందరు అసహ్యించుకున్నారు.

"గీ సావుదగ్గరికి వీడెందుకు వచ్చిండు ?"

"పైసలు బాకివున్నడుగద నర్సయ్య- గందుకెనేమో !"

"వాడేసత్తాంటె వీనికేమిత్తడు ?"

"వానిదగ్గరేమున్నయి బల్లకాయలా ? నీయక్క- దయ్యంపుకొమటోడు సావు దగ్గరికి ఎమకింకరునోలెనే వచ్చిండు"

షావుకారు వినపడీ వినపడనట్టున్న ఈ మాటల్ని లెక్కచెయ్యలేదు. అక్కడ వున్నవాళ్ళంతా తనదగ్గర అప్పుతీసుకుని పత్రాలు రాసినవాళ్ళే. అందువల్ల తననెవ్వరూ పైకేమీ అని శత్రుత్వం కొనితెచ్చుకోరని అతడికితెలుసు. పరిస్థితి మరీ విషమిస్తే తోకముడవటం అతని పాలసీ.

వాకిట్లో ఆగి అందర్నీ కలయజూశాడు షావుకారు. ఎవరూ అతన్ని పలకరించ లేదు. నర్సయ్యను పడుకోబెట్టినవైపు నడిచారు. కాస్త అడ్డంగావున్నవాళ్ళు జరిగి దారి ఇచ్చారు. అతనిరాక వెంకన్నకి ఎందువల్లో భయం కలిగించింది.

అచేతనంగా పడివున్న నర్సయ్యను చూడగానే షావుకారుగుండె గుభిల్లుమంది. తనపైకం మునిగిదు గదా ! అనుకున్నాడు. ఇది ఉమ్మడికుటుంబ వ్యవహారం. పెద్ద వాడుకాస్తా గుటుక్కుమంటే వాడిమీద పెట్టినదంతా చిన్నవాడు ఇస్తాడోలేదో ! కాగితం మీద సంతకం తీసుకున్నాడుగాని జమానతు ఏమీలేదు. ఇప్పుడు ఎలాగైనా జుట్టు గుప్పిట్లోకి తీసుకోకపోతే ముందు ముందు కష్టం. వెంకన్నవైపు చూశాడు. నీళ్ళు నిండిన కళ్ళతో అన్నవైపు చూస్తున్నాడు.

"అయ్యా మాదునిత్రి. మాకున్న పెద్దదిక్కు దూరమైతాందె. ఎట్లయిపోయిందో సూశిత్రి? తెల్లారెటాల్లకు గిట్లతయారైంది ఇగ మాకెవరుదిక్కు ?" నర్సయ్య భార్య వీరమ్మ గోలుగోలున ఏడ్చింది షావుకారుని చూసి.

షావుకారు ఆమెని చీదరింపుగాచూసి నర్సయ్యవైపు విచారంగా చూస్తూ "ఇగ బతుకుడు అబద్ధం" అన్నాడు వెంకన్నతో. వెంకన్న విచారంగా తలూపాడు. షావు కారు ఉస్సురని నిట్టూర్చి "పిలిస్తె పలుకుతాండా ?" అన్నాడు.

"పలుకుడులేదు ఏంలేదు. సూష జూత్తాండుగంతే" ఎవరోఅన్నారు. షావుకారు కళ్ళు వెలిగాయి. గొంతుసవరించుకుని "నర్సయ్యా"అని పిలిచాడు. నర్సయ్య గాజు కళ్ళు షావుకారువైపు తిరిగాయి. ఆకళ్ళలో షావుకారునీడ పడగెత్తిన పాములా ప్రతి ఫలించి నర్సయ్య మొహంమీద భయంలాపరుచుకుంది. ఇక ఆలస్యంచేస్తే లాభం లేదని షావుకారు వెంకన్నని పక్కకి పిల్చాడు.

"ఇగో- నన్ను కటినం ముండకొడుకనుకో, పీనుగాద్దికొడుకనుకో, నువ్వే మన్నమకోగని- మీఅన్న సూడబోతె తీవిలివెటట్టులేదు. నేనా పైకంఇచ్చికూసున్న. ఖరీఫ్ పంటలమీద ఇస్తనన్న పైసలు మల్ల రబ్బీపంటలు రాబోతానయి ఇంతవరకు జాడలెవ్వు. వడ్డితోటిగలిసి అడ్డికి పావుశేరుఅయినయి. మీరా సూడబోతె ఏరుబడని సంసారం. మీఅన్నపోతె పరిస్థితి ఎట్లుంటదోఏమో! ఇంటికి పెద్దోనితోని ఒక్క ముద్ర కాయితంమీద ఏపిచ్చుకుంటె నాకునిచ్చింత. ఇగో- కాయిదం, ఇక్కడనువ్వు ముద్రెయ్యి. ఇక్కడ నర్సయ్యతోని ఏపిచ్చు" అన్నాడు.

వెంకన్న విభ్రాంతపోయాడు. వచ్చినవాడు మనిషా- యముడా! అవతల అన్నచావుబతుకుల్లోవుంటే కాగితంమీద వేలిముద్ర అంటాడేమిటి! చచ్చేమనిషిని గూడా వదలకుండా కాగితంమీదముద్ర వేయించుకోవటం ఎక్కడైనావుందా? కోపంతో ఒళ్ళుతెలియలేదు అతనికి.

"ఏమయ్యా సాపుకారీ, పొద్దున్నే కల్లుగిల్ల తాగివచ్చినవా? ఎటువంటి సమయంల ఏం మాట్లాడుతానవు? ఇక్కన్నుంచి పోముందుగాల, ఏదో పు శ పొయ్యేటానికొచ్చినవనుకున్నగని గిందుకొచ్చినవనుకోలే. నీబాకి యాడికిపోదుగనిపో. తీసుకున్నంక ఇయ్యకపోతమా మాఅన్నతీస్కుంటేంది, నేనుతీస్కుంటేంది? పోపో" అన్నాడు.

సావుకారు ఈ మాటలకి చలించలేదు. అతడిలాంటివి ఎన్నో చూశాడు.

వెంకన్న అరుపులకి దూరంగా ఉన్నవాళ్ళు కొందరు దగ్గరికొచ్చి నిలబడ్డారు. పుకారు వాళ్ళలో ఇద్దరిని సంబోధిస్తూ అన్నాడు.

"సూశినావయ్యా బాలయ్యా! నువ్వుగూడ ఇను గోవయ్యా! పీండ్లకు పెట్టుబడి పెట్టిన. తీసుకున్నోరు సచ్చిపోతాండు. ఉన్నోడు తిరుగబడితె రేపునాగతేం గావలె? గందుకే గీ కాయితంమీద గింత ఏలు ఒత్తుతె నాతొవ్వల నేనుబోత. నీకుదిరినప్పుడే ఇయ్యవచ్చు. పైసలు నేనిప్పుడే ఇయ్యమంటలేనుగద, ఇప్పుడు గీద గింత ముద్ర

ఏత్తె నాతోవ్వల నేనుబోతి. ఏమున్నదిదీన్ల? లొల్లిబెట్టి కోపటోడు లాపటోడని బదునాంజేసుడు దప్ప!"

విషయం అందరికీ అర్థమయింది. కానీ ఇంత అన్యాయాన్ని సహించటం వారికి చాతకాలేదు. అందుకే గోపయ్య అన్నాడు.

"సావుకారీ! నీగ్గూడ గింతనన్న ఇదుండాల్నయా. అవుతల ఇంటికి పెద్దోడు అందర్ని ఎడబాశిపోతాంటె గిటువంటప్పుడు నువు విశాని బెట్టుమనుడు ఏమన్న బాగున్నాది?"

షావుకారు గోపయ్యని వంకర చూపుచూశాడు. అతనుగూడా తనదగ్గర అప్పు తీసుకున్నాడు. ఆ విషయం గుర్తుచేద్దామని "గోపయ్యా నువుగూడ గట్లమాట్లాడుతె ఎట్లజెప్పు? నేనంత కనికారం లేనోన్నా? ఆనాడు నువు నాదగ్గెరకొచ్చినప్పుడు మారు మాట్లాడకుంట, జమానతుగూడ లేకుంట వడ్డీసంతకం పెట్టిచ్చుకోని పైసలిస్తిగద! వస్తువుబెట్టుమన్ననా? కాయిదాదు బెట్టుకుంటనన్ననా? కాయిదంమీది గీతలు ఎవరి అవుసరాలెటువంటియోనని సూశే ఇచ్చినగని ఇంకేమన్న ఉన్నదా?" అన్నాడు.

గోపయ్య ఏమీ అనకముందే మళ్ళీ సాగించాడు "ఇన్నిరోజులు సర్పయ్యను నేను పైసలడిగిన్నా? వాయిద దాటిపోయినాగూడ వడ్డీచెల్లగట్టుమని గూడ అడుగలాలే ఇప్పుడు కాయం దాటిపోతాంది గనుక నాకింత బాధ. నాకు బాదుంటదా లేదాచెప్పుండ్రి. తాత తండ్రులు ఇచ్చిపోయిన పైకం. దాన్ని కాపాడి మల్లఅవుసరం ఉన్నోనికి ఇచ్చి వాని అవుసరం ఎల్లపియ్యాల్నా వద్దా! ఊకంత సావుకారు సావుకారని ఏఅవుసర మచ్చినా నామీద పడ్తరు. నా పైసలేమొగిట్ల తలుగబడుతయి మీరేచెప్పుండ్రి న్యాయం"

వెంకన్న అన్నాడు "సావుమక్కంల మేముంటె నీ రామాండమేంది? మా బండారోల్ల వంశంల పైసలెగ్గొట్టినోదెవ్వడు ఇంతవరకూలేడు. చెయ్యక చెయ్యక నీదగ్గర అన్నల మొదటిసారి అప్పుజేత్తె ఈ రకంగ గొంతుమీదకూసుంటావు? ఇంత మందిముందట జెప్తానగన. నీపైసలు నేనయినా తీరుత్తగని ఇగపో."

షావుకారు పట్టువిడువలేదు. "నీమీద నమ్మకంలేకనా నేనువచ్చింది. యవ్వారం అన్నంక నోటిమాటలతోటి జరుగుద్దా? నువ్వన్న గామాటే గీ కాయిదంల రాశిపున్నది. గాడగింతంత ఎటుఒత్తరాదు. అయిపాయె మీ వంశంసంగతి నాకు దెల్వదా! దర్మరాజువంశం. మిమ్ముల అనుమానిస్తె నేను పాపంలపడిపోనా? ఇసుమంటి టయింల వచ్చుడు నాకు సంబురమా? నేను ఎంతబాదపడుతుంట వచ్చినో అనారాయణునికెరుక" అంటూ మళ్ళీ కాగితంఅందించాడు.

చుట్టూవున్న వాళ్లు ఎవళ్ళకివాండ్లే మధనపడుతున్నారు.

"గిసుమంటిదెక్కడన్న జూశినమా, గిదేంపంచాయిది?"

"అరె గీ కోమటోన్ని బొక్కలిరుగదన్నాలార్రా. ఏమొ లావునకార్రిలుజేత్తాండు"

"ఎహె నోరుముయ్యి. వానికినపడగల్ల. కోపంతోటి ఏదన్నజేత్తడువాడు"

"ఊఁ లొట్టపీసుతియ్యి"

వెంకన్న ఏమీఅనకముందే నర్సయ్యభార్య వీరమ్మ వచ్చింది. ఆమెజుట్టు ఊడిపోయి వేలాడుతోంది. మొహంఉబ్బి కళ్లుఎర్రబడి శోకదేవతలాగావుంది.

"సాపుకారీ! మవ్వు పురుగులుపడిపోతవు- నీ పైసలకోపం మా కష్టసుఖం జూడకుంద మాట్లాడ్తాన్నవు——" అందామె.

షావుకారు అందరివైపుతిరిగి "సూశినారయ్యామీరు! మొగోడు సమదానం జెప్పలేక ఆడోల్లను ఎగబెడ్తాండు నామీదికి- గిట్లెఉంటదా ముచ్చట! నేనట పురుగుల బడుతనట- ఇచ్చిఅడుగబోతె గిన్నిమాటల బడాల్నా! అంత రేశం ఉంటె నా పైసలు ఉచ్చలపడెయ్యవర్రి- కడుక్కోనితీస్కుంట" అన్నాడు. చుట్టూఉన్నవాళ్ళు ఆమెని పక్కకిలాక్కెళ్ళారు. ఆడదానివి నీకెందుకు ఈ వ్యవహారాలని చివాట్లేశారు.

"నువేందమ్మా! నేమన్నగద. సూస్కోలేనా, పో" అన్నాడు వెంకన్న వదినతో.

బాలయ్య, గోపయ్య వెంకన్నను పక్కకు పిల్చారు. "ఈ కోమటోనితోటి ఇప్పుడు లొల్లెందుకు- ఏలిముద్ర ఏపియ్యరాదుర" అన్నారు.

"మీరెట్లజెప్పుతామ్రి ఈ ముచ్చట! అన్న సావుబతుకుల్లఉంటెనేను ఆ పని ఎట్లజేపియ్యాలె" అన్నాడు వెంకన్న.

"వారీ! ముందుకాలం అలోశిచ్చిచెప్తాన- ఏమి మనుసులపెట్టుకోకుంట ఆ కాయితంమీద వాడడిగినట్టు జేపియ్యి లేకుంటె రేపటికాలాన సావుకారోడు ఏంజేసినా జేత్తడు. వానిసంగతి మనకుతెల్వదా! తర్వాత సంగతి ఏమన్నయితె సూస్కుందాం మేమందరంలేమా!" బాలయ్య అన్నాడు.

షావుకారు ఇదంతా గమనిస్తూనే వున్నాడు. వెంకన్న అతని దగ్గరకువచ్చి చేయిచాపి "కాయిదం తే" అన్నాడు.

షావుకారు కాగితం గబుక్కున అందించాడు. పాముపడగలా లేచింది ఆ తెల్ల

కోర్టుస్టాంపు కాగితం వెంకన్నకళ్ళకు. అన్న మరణశయ్య దగ్గరికి నడిచాడు అతనికి దుఃఖం ఆగలేదు చేతిలోని స్టాంపుకాగితంవంకా అన్నవంకా చూశాడు. షావుకారు వచ్చి వెనకనే నిలబడ్డాడు. కన్నీతుడుచుకుని "యాడబెట్టాలె నిశాని" అన్నాడువెంకన్న.

"నీడిగిన- మీఅన్నదిగాడ" షావుకారు చూపించాడు. జేబులోంచి పెన్నుతీసి వెంకన్న వేలికి సిరాపూశాడు.

వెంకన్న ముద్రవేశాడు. అన్నచేతినిలేపి బొటనవేలు నిలబెట్టాడు. షావుకారు దానికిగూడా సిరాపూశారు. తమ్ముడు తనచెయ్యపట్టుకుంటే నర్సయ్య కళ్లుతిప్పి చూశాడు. ఏంచెప్పదలుచుకున్నాడోగానీ మాటకుబదులు గురకలాంటిశ్వాస ఎక్కువైంది షావుకారినీ, వెంకన్ననీ మార్చి మార్చి చూశాడు.

షావుకారు గాభరాపడ్డాడు. "జల్దికానియ్యి" అని నర్సయ్య వేలుపట్టుకున్న వెంకన్నచేతిని కాగితంమీద అదిమాడు. వెంటనే గభాల్న కాగితం అందుకుని దప్తరంలోపెట్టుకున్నారు. ఏదో అనబోయేంతలోనే అందరూ గొల్లుమన్నారు.

ఆ వేలిముద్ర వెయ్యటంకోసమే ఇంకా బతికఉన్నట్టున్న నర్సయ్య ఆ క్షణాన్నే కన్నుమూశాడు.

ఆ గోలలో షావుకారు జారుకున్నాడు. రైతులుఏదో తెలియనికోపంతో కాండ్రించి ఉమ్మేశారు. చింతచెట్టు నిర్ఘాంతపోయినట్టు నిలుచుంది.

* * *

నర్సరాజు పూజగదిలోవున్నాడు ఇంటిముందర ఎవరో కేకేశారు. "ఎవర్రా అది?" నర్సరాజు గదిలోంచే గర్జించాడు.

"కాపుదానవోల్లు బాంచెను" వెట్టి మాదిగవాడు వాకిట్లోంచి చెప్పాడు.

"ఐతె ఏందట? ఏంగావాలె?"

"ఏంలేదయ్యా. తోట్లబండిన కూరగాయలు తెచ్చిచ్చిపోను వచ్చిన్రు" వెట్టివాడన్నాడు.

"మంచిది. అవి తీస్కోని అరుగుమీదపెట్టు" నర్సరాజు ఆదేశించి మళ్లీ పూజలో మునిగాడు. అతని పూజ పూర్తికాకముందే వాకిట్లోంచి వెట్టివాడు మళ్ళీ కేకేశాడు "అయ్యా సావుకారు రామయ్య వచ్చిండు"

నర్సరాజు పూజగదిలోంచి బయటికి వచ్చాడు. ఎదురుగా కచేరీబల్లమీద షావుకారు రామయ్య కూచునివున్నాడు. నర్సరాజు ఎర్రని పట్టుధోవతి మడికట్టుకుని వున్నాడు. దానిమీద తెల్లపంచె అడ్డకట్టుకట్టాడు. భుజాన జంధ్యం, నుదుటిమీద తిరునామం.

"ఇప్పుడే పూజల్నుంచివస్తున్నరా?" షావుకారు నవ్వుతూ అడిగాడు.

"ఊఁ" అని కుర్చీలోకూచుని అడిగాడు నర్సరాజు "ఏమొకట్లవస్తివి! ఏం పనిబడె?"

షావుకారు ఇకిలించాడు "ఎహ్హెహె.... ఇచ్చికూసున్నంత పనిదప్పుతాది? వసూలుకు తిరుగుడే పనమకుంటేఎట్ల?"

నర్సరాజు గతుక్కుమన్నాడు. తానుగూడా బాకీవున్నాడు. అదబ్బు ఆడగడానికే రాలేదుగదా! ఇప్పుడుచస్తే కాణిలేదు. ఐనా గంభీరంగా మీసాలుమెలిపెడుతూ అడిగాడు.

"ఈ ఇచ్చకాలకేందిగని అసలు సంగతిజెప్పు" "సంగతేమున్నది? యాసంగి సంక్రాంతులకు పైసలిస్తనంటిరి. మృగశిర కార్తెజొచ్చింది. ఒక్కసారి యాజ్జేద్దామని వచ్చిన" షావుకారు సూటిగానే చెప్పాడు.

నర్సరాజు షావుకారు మొహంలోకి చూశాడు. ఆ మొహంలో వినయం, భయభక్తులుతప్ప ఏమీ కన్పించలేదు. "ఔరా! కోమటిబిడ్డనఃపిచ్చొకున్నవు" అని మనసులో అనుకుని "అనుకోంగనె సమైతదయా? చెయ్యిసాపుకొంగనె ఇద్దామని ఉంకున్న. ఉండనియ్యరాదు- ఇయ్యకపోతనా?" అన్నాడు.

"అట్లంటె కుదురద్దా? ఇతర అసాములకిస్తనని మాటిస్తివి. వచ్చేటియి వస్తెనేగద ఇచ్చేది. అప్పుతల మంది నామీదనే ఆశలుపెట్టుకోని కూసునిరి. వాల్ల సమలాగయా? పండిచ్చేరైతులకుగాకుంట సాయం ఇంకెవనికి జేస్తం?" షావుకారు అన్నారు.

"ఏమయో! ధర్మశాస్త్రిలు మాట్లాడుతున్నవు? నువ్వు రైతులకు సాయం జేస్తానవా- వడ్డీలవ్యాపారం జేస్తానవా! ఇసెటోదుంటె ఎన్నయినా చెప్పెటట్టేవున్నవూ?" నర్సరాజు అన్నాడు.

"అన్ని దెలిశిగూడ మీరు గట్లంటె ఎట్ల! మీరిచ్చేటివి కిందబెడితే కండ్లకద్దుకోని తీస్కుంట. ఆ పైసలు పలుగురు ఆసాములకిస్తె ఇంతపెట్టుబడిపెట్టి పంట

వండిస్తరు. వాళ్లింతదింటరు. దుఃఖికింతబెడ్తరు. కార్తెమీద ఆదుకోకుంటె పెద్దోల్ల మయిఉండి ఏంలాభం?" షావుకారు మాటలకి నర్సరాజు చికాకుపడ్డాడు.

"ఐతె ఇప్పుడేమంటవయ్యా!"

"నేను అనేటోన్ని మీరు వినెటోల్లా! ఎంతమాటన్నరూ? నాబాధ చెప్పుకుంటాన. ఈ చిక్కులకెల్లి బయటపడేశే బాద్యతమీది." షావుకారు చేతులుజోడించాడు నర్సరాజు మీసాలు మెలివిప్పుతూ ఆలోచించాడు.

తాను వూరికిపటేలు అన్నమాటేగానీ ఎక్కడిడబ్బూ ఖర్చులకిచాలదు. తాను వూరికిపెద్దగనుక ఇతర మోతుబరులముందూ, తోటి పటేళ్ల పట్వారీలముందూ దాంబికంగా వుండటంకోసం ఖర్చుచెయ్యాలి, ఖర్చుకు డబ్బులేకపోతే అప్పుచెయ్యాలి. ఈ చుట్టుపక్కల పదివూళ్లకి షావుకారు రామయ్యే దిక్కు. అందువల్ల అతని దగ్గర అప్పుచెయ్యనివారులేరు. తానేగాక పట్వారీ వెంకటేశ్వర్రావు గూడా షావుకారుదగ్గర పెద్దమొత్తమే అప్పుచేసివున్నాడు.

పదినిముషాలుచూసి షావుకారు అన్నాడు. "ఏమిచెప్పకపోతిరి?"

నర్సరాజు షావుకారును గుర్రుగాచూశాడు. "ఇప్పుడు ఇట్లవచ్చికూసోని చెప్పమంటె ఏంజెప్పుతరు? దేనికైనా సమయసందర్భాలుండాలె" అన్నాడు.

"అయ్యా! పెద్దలు. ఊరికిఅధికార్లు. మీరేగిట్ల మొండిచెయ్యిజూపుతె నాకు దిక్కేది? ఉన్నపైసలు అటిటుతిప్పుతెనేగద నాకు నాలుగుపైసలులాభం!" షావుకారు వినయం చూస్తున్నకొద్దీ నర్సరాజుకి ఒళ్ళుమండుతోంది. గొంతుపెంచి కఠినంగా అన్నాడు.

"ఏమయ్యా! మొఖంసూడకుంట మాట్లాడుతున్నవు? సంవత్సరంకింద నీకు పదెకురాల పడావుభూమి దఖల్‌జేసింది మర్చిపోయినవా? ఇగ పనులేపడయా నా దగ్గరికిరావా! ఇయ్యాల్నే ఊర్లనుంచి పోతున్నట్టు మాట్లాడుతున్నవు. పటేలు పట్వార్లను నక్తుజేస్తె ఊరి వ్యవహారాలుసాగుతయా?"

షావుకారు భయపడ్డాడు. వ్యవహారం తెగేటట్టు ఉందనుకున్నాడు. "క్షమించాలె. మిమ్ముల గంతమాటనేటోన్నయిన్నా? నాకు ఎల్లకఅడిగిననవి ఎల్లుతె అడుగుదునా? ఐనా మీదగ్గరిపైకం యాడికిపోద్ది? ఏదన్న నా పనిబడ్డప్పుడు కష్టసుకాలు ఆలోశించకుండ మీరు జేశిపెడ్తలేరా? మీకు ఎల్లనప్పుడు నాకష్టం నేనేపడుత. నా

అవుసరాలకు అప్పులలోల్లను బాధపెట్టుడెందుకు! సరె కానియ్యండ్రి. మీరు ఇయ్యరా నేను దీస్కోనా!" అన్నాడు.

నర్సరాజు తలవూపాడు. "మంచిది. ఇగబో. నాకుపనున్నది" లేవబోయాడు.

"అయ్యా ఇంకొక ముచ్చటున్నది..........." ఏదోచెప్పబోయాడు కాని అంతలో గేటుదాటుతూ పట్వారీ వెంకటేశ్వర్రావు కన్పించాడు. చెప్పబోయేవాడల్లా ఆగి "నేనుమల్ల తమ దర్శనంచేసుకుంట"అని లేచాడుషావుకారు. వెంకటేశ్వర్రావు అరుగుపెక్కుతుంటే "దయుంచాలె"అని అతనికీ నర్సరాజుకీ దండంపెట్టి గుసగుసా నడుస్తూ వెళ్ళిపోయాడు షావుకారు. వెంకటేశ్వర్రావు కుర్చీలోకూచుని

"నీదగ్గరికిగూడ వచ్చిండావీడు! ఐతె సంగతంత ఎరుకయిఉండాలె"అన్నాడు

"సంగతా! ఏందది?" నర్సరాజు అడిగాడు.

"కోమటోడు ఏదో పెద్దపనిమీదవున్నడు. దానికి ముందు ముందు మనసాయం గావాల్సి వచ్చేటట్టున్నది. అందుకే మన ఇండ్లసుట్టు దిరుగుతాండు. ఇప్పుడు ఆ పనేదో మనంజెయ్యాలె. లేకుంటె బాకిపైసలు అడిగేటట్టున్నడు, అటుఇటు ఇరకటంల బెట్టిండు మొత్తానికి!" అన్నాడు వెంకటేశ్వర్రావు.

"అట్లనా?" సాలోచనగాతలూపి "ఐనా వానితోనిమనకు పనేముంటది. మన తోటి వానికుంటది. మనకు నష్టంరానిపనులు జేస్తేంది?" అన్నాడు నర్సరాజు. వెంకటేశ్వర్రావు చిరునవ్వునవ్వాడు.

o o o o

పట్వారీ వెంకటేశ్వర్రావు ఇంటిచావడిలో పటేలు నర్సరాజు, షావుకారు రామయ్యా, సాతాని రంగయ్యా కూచునివున్నారు. ఈరోజు బండారు నర్సయ్య తమ్ముడు వెంకన్నను ఊళ్లో పంచాయితీపెట్టి ఈ పెద్దలంతా విచారిస్తారు. ఫిర్యాదీ షావుకారు రామయ్య ఈ పెద్దలందర్నీ కూడగట్టుకుని పంచాయితీ ఏర్పాటుచేశాడు.

"కాయిదాలన్నీ తయారుగున్నయా?" వెంకటేశ్వర్రావు అడిగాడు.

"ఆఁ ఇగో" అని ఒక మామూలుకాగితం, ఒక కోర్టుస్టాంపుకాగితం ఇచ్చాడు షావుకారు.

"మొత్తానికి మంచిగున్నదయ్యా నీకత. మరివాడు మధ్య మధ్య కొంతవడ్లు ఇతరదినుసుల సంగతేంది- అని లెక్కజూపుతవా?" నర్సరాజు అడిగాడు.

షావుకారు నీళ్ళునమిలి "ఆఁ. అవేంటిలెక్క ! వాటికి కాయితమా కతుకా ! ఏలెక్కకొస్తాయి" అన్నాడు.

చిరునవ్వునవ్వి "వరె ఇగపానివ్రి. పొద్దెక్కుతాంది. అందరువచ్చి కూసున్నరు గావచ్చు" లేచాడు సర్పరాజు

పంచాయితీ స్థలం ఊరిప్రైమరీస్కూలు. ఆరోజు ఆదివారం కావటంవల్ల స్కూలులేదు ఆవరణలో చెట్లనీడన జనమంతాచేరారు, అరుగుమీద రెండుచాపలు వేసి వున్నాయి అప్పటికే గ్రామీణులంతా వచ్చిచేరారు. పెద్దమనుషులురాగానే చుట్టలు, బీడీలు ఆర్పి అందరూ సర్దుకునికూచున్నారు పటేలు పట్వారీలు ఇద్దరూ చాపలమీద కూచున్నారు. షావుకారు రామయ్యా, సాతానిరంగయ్యా చెరోవైపు నిలబడ్డారు. కూచున్నాక "అందరూ వచ్చినట్టేనా ?" వెంకటేశ్వర్రావు అడిగాడు.

వెంకన్న అన్నాడు "అందరం వచ్చినం"

"ఎవరు మాట్లాడకునివ్రి. ఆఁ. పంచాయితి మొదలైతాంది" సర్పరాజు హెచ్చరించాడు.

"మీపెద్దమనుషులెవర్రా ?" వెంకన్నని అడిగాడు వెంకటేశ్వర్రావు.

"ఎవరులేరు. మాకుమేమే పెద్దమనుషులం" వెంకన్న అన్నాడు.

సాతాని రంగయ్య రెండడుగులు ముందుకేశాడు. "పంచాయితి మొదలుపెట్టే ముందు దరావతుపెట్టాలె రెండు పార్టీలోళ్లుగూడ దరావతు కిమ్మతు రెండుపందల చొప్పున పంచుల దగ్గర పెట్టాలె" అన్నాడు.

షావుకారు వెంటనే రెండువందలు తీసిఇచ్చాడు వెంకన్న "నాదగ్గర పైసల్లేవు" అన్నాడు.

"పైసల్లేవంటె పంచాయితి ఎట్లయిద్ది ?" సాతాని రంగయ్య అన్నాడు.

"కాకపోతేపోనీ తిండికే లెవ్వంటె దరావతు యాడదేవాలె" వెంకన్నలేచి ధోవతి దెంగులు దులుపుకుని వెళ్ళటానికి సిద్ధమయాడు. అతనితోపాటు గోపయ్యా, బాలయ్యా మరికొంత మందిలేచారు. షావుకారు గందరగోళపడ్డాడు.

"అరె ! నాసామ్మి ముంచుతవా ఏంది ?" అరిచాడు. "అయ్యా ! అప్పుల అప్పు. వానితరుపు దరావతుగూడ నేనే ఇస్తగని పంచాయితి కానియ్యాన్రి" షావుకారు మరో రెండువందలు తీసిఇచ్చాడు.

"ఏమిటి?" అని వెంకన్న చూస్తున్నాడు. అతనితోపాటు లేచినవాళ్ళంతా విసుగ్గా కూలబడ్డారు. పటేలు పట్వారీలు వాళ్ళని ఓరకంట గమనించి మొహాలు చూసుకున్నారు.

ధరావతు డబ్బు పటేలుకిచ్చాడు సాతాని రంగయ్య. మళ్ళీ బండిపైకెక్కి

"అమ్మలారా! అయ్యలారా! ఈ సభల వాలుకున్నలారకు జెండనోల్లుఉన్నరు ఇటువంటియొక్క సభం మనపెద్దలు పటేలు సర్పంచ్‌గారు పట్వారీ వెంకటేశ్వర్రావు గారు పెద్దలుగా కూర్చొని ఉన్నరు. వారియొక్క వ్యవహారములగూర్చి ఊరంతటికీ ఎరికే వారు ఒకరిమీద పక్షపాతం ఇంకొకరిమీద కోపము ఉన్నటువంటివారుగాదు వారు ఇక్కడ విషయములన్నీ వివరముగా చర్చించి న్యాయం ఎటున్నదో ఆటుతీర్పు చెప్పగలవారు. ఈ యొక్కతీర్పునకు షావుకారు రామయ్యగారున్నూ, బందారు వెంకన్నగారున్నూ కట్టుబడి వుండాలె. దీనికి సమ్మతమేనా?" అడిగాడు.

షావుకారు "సమ్మతమే" అన్నాడు. వెంకన్న తలూపాడు. జనంఅంతా ఏం జరుగుతుందోనని ఉత్సుకతతో చూస్తున్నారు. ఎక్కడా అలికిడిలేదు. అంతమంది పిల్లలున్నా ఏఒక్కడూ తల్లి పాలకోసం ఏడవటంలేదు. రంగయ్య మళ్ళీ సాగించాడు

"ధర్మమంటే ఎటువంటిది? దానిమీదనే మన ఏడేడుపద్నాలుగా లోకాలు ఆధారపడి నడుస్తున్నాయి. అటువంటి ధర్మాన్ని మనం కాపాడాలె. ధర్మం తప్పిన వారు ఎటువంటి రౌరవనరకములు పడుతరో మీకందరికీ ఎరికే దీనికి ఒక శాస్త్రం జెప్పుత" అని ఆగి ఊపిరితీసుకున్నాడు. జనం ఉగ్గబట్టుకుని వింటున్నారు

"ఒకసారి ఒక అడివిలోపల ఇద్దరు మనుషులు నడిచిపోతున్నరు. ఒకడు నడివయిసువాడు ఒకడు నవయువకుడు. అప్పుడు వారికి ఆనేలమీద రెండు కమ్మలైనటు వంటియొక్క అడుగుజాడలు గనబడ్డయి అవి అంతకుముందు నడిచిపోయిన ఇద్దరు ఆడవాండ్లవి ఒక అడుగులయొక్కజత పెద్దదిగనూ మరియొక అడుగులజత చిన్నదిగనూ ఉన్నసిగనుక పెద్దవాడు చిన్నవానితో అన్నడుగదా, ఈ పెద్దఅడుగుల ఆడామెను నేను పెండ్లిజేసుకుంట. ఈ చిన్న అయినటువంటియొక్క అడుగుల ఆడిదాన్ని నువ్వు పెండ్లిజేసుకో అన్నడు దానికి చిన్నవాడైనటువంటి వాడు ఒప్పుకున్నడు. పెద్దఅడుగు లవి పెద్దవయసు ఆడిది చిన్నఅడుగులవి చిన్నవయిసు ఆడిది అని వాండ్లనుకున్నరు. అట్లనుకోని అదే అడివియొక్క మార్గమున తొందరగపోయి వాండ్లు ఆయొక్క ఇద్దరు స్త్రీలను కలుసుకున్నరు. అప్పుడక్కడ ఎంత విచిత్రమైన సంగతి జరిగిందంటె పెద్ద

జరుగుతే ఆమె చిన్నవయిసుది చిన్న అడుగులు అదిది పెద్దవయిసుది అయివున్నది. అప్పుడేమిచెయ్యాలె? ముందేమొ మాట అనుకొనిరి. తప్పవద్దుగద. అందుకోసం ఆ యొక్క ముందు అనుకున్నమాట ఏదైతె వున్నదో దాన్ని నిలబెట్టుటంకోసం ఆపురుషులు ధర్మం తప్పక ముందుమాట ప్రకారమే పెద్దదాన్ని చిన్నవాడూ, చిన్నదాన్ని పెద్ద వాడూ పెండ్లిజేసుకున్నరు ధర్మంఅంటె అటువంటిది. మాట అన్నతర్వాత తప్పటం పాపం. ఇప్పుడు ప్రసంగంకం ఇక్కడ జేరినోరి గూడ అటువంటి యొక్క ధర్మం వినవుటానికే. కాబట్టి ఇరుపక్షముల వారు తాము ముందు ఏదైతె అనుకున్నరో, రాసుకున్నరో దానికీ కట్టుబడి దాన్నంత ఈ పెద్దలముందు, ఈ మందిముందు పెట్ట వలశింది"

సాతాని రంగయ్య ఉపన్యాసం ముగించి నిలబడ్డాడు. "ముందు షావుకారు రామయ్య ఈపంచాయితికి ఫిర్యాదు చేశిండు గనుక అతడే ముందువిన్న వించుకుంటడు" నర్సరాజు అనగానే షావుకారు రెండుచేతులు జోడించి పెద్దమనుషులకూ సభకూ నమ స్కారంచేసి దోసిలి అలాగేపట్టి నిలుచుని అన్నాడు

"సభలోపల ధర్మదేవత ఉన్నదంటరు. అటువంటి సభకు నా ఫిర్యాదును విన్నవించుకుంటాను. ఇక్కడున్నవాండ్లంతా నాకు న్యాయం కలిగించాలె

బండారు నర్సయ్య, బండారు వెంకన్న ఇద్దరు నాదగ్గెర నేటికి సరిగ్గ రెండు సంవత్సరములకింద మూడువెయిలరూపాలు అప్పుదీసుకున్నరు. ఆ అప్పు దీసుకున్నప్పుడు అన్నఅయినటువంటి బండారు నర్సయ్య నోటురాసి ఇచ్చిండు. దానిమీద తమ్ముడు వెంకన్న నిశానిగూడ ఉన్నది. ఆ తర్వాత నర్సయ్య సచ్చిపోవు టానికి ముందు, అంటె నేటికి సరిగ్గ సంవత్సరం కింద తాను ఉంకో సంవత్సరం తర్వాత గనుక అప్పుతీర్చలేకపోతె అసలు ఫాయిదాల కింద తనవంతు పొలం మూడెకురాలు నాకు సమస్తహక్కు భుక్తములతోటి స్వాదీనం జేస్తననీ దానికి ఎవరు ఎటువంటి అభ్యంతరముచెప్పె పెట్టరనీ కోర్టు కాయిదంమీద రాశిఇచ్చిండు ఆకాయిదం మీద తమ్ముడు వెంకన్న ఒప్పుదల నిశానీగూడ ఉన్నది. ఆ కాయిదం రాశినంక నర్సయ్య సచ్చిపోయిండు. పెట్టినగడువు అయిపోయినంక నేను వెంకన్నను పొలం స్వాధీనం జెయ్యమంటె అటువంటిది నాకెరుకనేలేదంటడు అందువల్ల నాకు ఎంతో అన్యాయం జరుగనున్నది కాబట్టి ఈ పంచాయితి సభకు చెప్పుకుంటాను. ఆ రెండు కాయిదాలుగూడ పెద్దమనుషుల దగ్గర్నే ఉన్నాయి" అని ముగించి దోసిలిని ముడిచి మరోసారి సభకూ పెద్దలకీ నమస్కరించి చేతులుకట్టుకుని పక్కకు నిలబడ్డాడు షావుకారు.

మంది మొహాలుచూసుకున్నాడు "గిదెక్కడి ముచ్చట ?"

"సర్పడు గిట్లెప్పుడుజేశె ?"

వెంకన్న కోపంతో వూగిపోతూలేచాడు "మంచిముచ్చట జెప్పినవయా షావుకారీ ! జోర్‌దార్‌కత అల్లినవుగని అంత ఎడ్డిమొకపోడు ఎవదులేడిక్కడ ! మాఅన్న వేమ నీదగ్గెర ముందుగాల వెయ్యిరూపాలే దీస్కున్నం. దానికి నోటురాశిఇచ్చినం. అందుకుసాక్షులు అగో ! పెద్దమనుషులమని కూసున్న పటేలు పటువార్లే. వాల్ల ముందట్నే పైసలిస్తివి ఆకరుకు మాఅన్నను కిందేశినప్పుడు బలవంతంగ స్టాంపు కాయిదంమీద సచ్చినపీస్గతోని ఏలిముద్రేపిచ్చుకున్నవు. అండ్లేమున్నదో వేసదిగిన్నా-నువుజెప్పినవా ? తెల్లకాయిదం. ఇప్పుడు మాఅన్న కాయిదం రాశిచ్చిండంటన్నవు. అప్పుడు నువ్వే బలవంతంగ ఏలిగుర్తులేపిచ్చుకుంటివి- అందుకుసాక్షులు ఇగో ఈ మందంతఉన్నరు- ఇన్నితీర్ల అబద్దాలుజెప్పి ఎవనికొంప ముంచుతవయా ?"

షావుకారు గుండెలు బాదుకున్నాడు- "ఇగోసూశినావ్రి ? గిట్లమాటడప్పితె ఇగ న్యాయమేంటుగుద్ది ? రాశిచ్చినకాయిదాలే అబద్దమైతయా ?"

"మరి ఈ కాయిదాలల్ల సావుకారు జెప్పినట్టేఉన్నది గదరా ?" వెంకటేశ్వరావ్రిష్త అడిగాడు.

"అట్లంటరేందండి ? ఆనాడు వెయిరూపాలు దీస్కోంగ మీరు అక్కన్నే ఉంటిరి. సూడలేదా ? అప్పుడు వెయ్యి ఇప్పుడు మూడువెయిలెట్లయితయి ?" వెంకన్న కోపంగా అన్నాడు.

"ఆనాడు మేమక్కడఉన్నది నిజమేగని ఎంతదీస్కుంటున్నరని మిమ్ముల అడిగినమా, ఎంతఇస్తున్నవని సావుకార్ని అడిగినమా ? అడుగంది మాకెట్లదెలుస్తది ? మాపనిమీద మేం ఉన్నం- మీపని మీరుజేస్కున్నరు" నర్సరాజు అన్నాడు.

"ఆనాడు అన్నిజూశి ఇయ్యాల మాటమిప్పితె ఎవదేంజేత్తడు ? సావుకారి పెద్దోడుగనక పెద్దమనుసులంత అటేమాట్లాడుతరు నాజటువంటి బక్కరైతును. కాపుదానవోన్ని ఎవదాదుకుంటడు ? కష్టకాలాన మారెక్కలే మాకుసుట్టాలు, బందుగులు- ఇప్పుడేజెప్తాన- పెద్దమనుసులు ఎసుమంటోల్లన్నగానీ ఏమన్నగానీ సావుకారి జెప్పినముచ్చట్ల ఒక్కటిగూడ నిజంలేదు. కాని ముచ్చట్లుజరుగయి- అయినె మా అన్నకిచ్చిన వెయ్యిరూపాలఅప్పు ఎన్నడో దీదేపోయింది- రొండుసంవత్సరాల కాన్నుంచి బాకికిందికి అప్పుడిన్ని అప్పుడిన్ని మొత్తం రొండుపుట్లవడ్లు కల్లంమీదనే

గొలిశిన. మక్కలు, పెసర్లు ఎవ్విపండుతె అవ్వి కూరగాయలతోసహ ఇంటికిదీస్క పొయిఇచ్చిన. అవన్ని ఇచ్చినోళ్ల లేదో అడుగున్రి. రైతులందరు సాక్షంవున్నరు. వాటన్నిటికి దరగట్టున్రి. నా వెయిరూపాల బాకిదీరిందో. ఇంకనాకే ఎదురుదేల్తదో చెప్పున్రి" వెంకన్న అన్నాడు.

వెంకన్న ఆపగానే గోపయ్యలేచి అన్నాడు "ఇప్పుడు వెంకన్నచెప్పింది అంత నిజమే. వడ్లుగొలిశియ్యంగ నేనుగూడ శానసార్లు జూశిన"

షావుకారు గుండెజారుతున్నాడు. సాతానిరంగయ్య కల్పించుకున్నారు. "మరి కొయిదాలమాటేంది?"

"అన్ని దొంగకొయిదాలు. తెల్లకొయిదాలమీద ఏలిముద్ర లేపిచ్చుకోని గింతకు దెచ్చిండు. నువ్విదువరదాక ధర్మం ధర్మంఅని కావిలీర్ల బొర్రితివిగద గిదేనాధర్మం. కల్లునీల్ల కాశపడి పంచాయితులు సెడుపుతానావు! ఎవనికిదెల్వది నీసంగతి?" వెంకన్న అన్నాడు.

"అరేయ్ ఎంకా! మాటలు విమర్శలంగమాట్లాడు. ఇక్కడ మేం పెద్దమనుషులం వున్నంరా!" వెంకటేశ్వర్రావు మందలించాడు.

"మాగఉన్నరు పెద్దమనుషులు. లంగపంచాయితులు పెట్టిచ్చి మందికొంప ముంచెటానికి. ఈ సావుకారి ఇట్ల దొంగకొయిదాలుపుట్టిచ్చి ఎందరిపొలాలు జప్తు జేస్తున్నడో ఎన్నడన్న అడిగిన్రి? ఎందుకడుగుతరు! మీరందరొక్కటేనాయె! ఇయ్యాల సావుకారికి ఏదో అన్నాయమైపోతాందని పంచాదిపెట్టినారు? ఏందయ్య మీరుజెప్పేన్యాయం- ఇగజెప్పుండ్రి" వెంకన్న మాటలకు నర్సరాజుకు కోపంవచ్చింది.

"ఏమురా! పురుగు మెసులుతాందా? ఉచ్చనీచంమరిచి మాట్లాడుతున్నవు- బొక్కలిరుగుతయిమల్ల" అన్నాడు.

"ఏందయ్య పటేలా! అన్నాయం జరిగినోనిమీదనేనా మీజులుమంత! ఇదేందయాఅంటె బొక్కలిరుస్తారు? ఏదీ ఏపాటిజేస్తరో ఇగజెయిర్రి- నీయక్క! గబ్బుకోమటోడు వూరంత దోసుకుంటాంటె ఈ పెద్దమనుషులకు పంచాదులుపెట్టి తీరుమానాలు జేస్తరట తీరుమానాలు!" బాలయ్య విసురుగాలేచి ముందుకొచ్చాడు.

అతడి వెనక గోపయ్య మరి నలుగురైదుగురు రైతులు లేచివచ్చారు. పరిస్థితి అదుపు తప్పుతోందని గ్రహించాడు నర్సరాజు. ఇంకా వుంటే అవమానం తప్పదని అనుకున్నాడు. ఏమీ జరగకముందే జారుకోవటం మంచిదని బింకంగా "అరే! ఇదేం

కథ :

# 'బంధం

ఎన్నారెస్

కొండకీకెలుబెట్టినా ఒగలమాట ఒగలకు ఇనబడేటట్టులేదు- అసలే కపడా కాతంటె, మొత్తంకాతల లూములన్ని పాతమిషిన్లే- కట్టరకట్టర గల్లరగల్లర బల్లర బల్లర ఒకటేలొల్లి- సాలుకు 18 లూములుచొప్పున 13 సాల్లున్నయి- సాలుసాలుకు మిషిని మిషినికి నడుమ మనిషిబట్టె పందున్నది.

లూములఅడుగున విలువెత్తులోతు అన్నజాలున్నయి- మోకాలుబంటి నీల్లున్నయి. నిలబడ్డకాడ గొట్టాలల్లనుంచి సల్లగ గాలత్తాంది- గీ గాలిగొట్టాలు పాపం! వవోల్ల కోసమే పెట్టిండ్లని అందరు అనుకుంటరు- గని అవి మిషిన్లమీదిబట్ట సాపుగరావాల్నని, పోగులు బూరుబూరురేగకుంట వుండాల్నని పెట్టినయి- గట్లపెట్టకుంటె మిషిని యేడెక్కి పోగులు పుట్టపుట్టతెగి, తెగినపోగు ఏకినదూదోలె యిచ్చుకపొయ్యి, అంత బూరురేగుతది- చేతికిరాదు. గందుకనె గీ గాలిగొట్టాలుబెడ్తరు- దీన్ని పెదర్ కండీషనా యేమొ అంటరు- సన్నటిది దొడ్డుది గిట్లనడిచే పోగునుబట్టి యీ గాలి, సల్లదనం యెక్కువ తక్కువజేస్తరు.

---

పనిరా? ఇక్కడ అందరు మాతీర్మానానికి ఒప్పుకుంటమని కూసుంటిరి. మల్లగిదేంది! ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతానురి. గిసుమంటి దానికి పెద్దమనుషులెందుకు? మా గౌరవం కాపాడకపొయినంక ఇంకమేం జెప్పే తీర్పేమున్నది?" అని వెంకటేశ్వర్రావు లేసి తిరిగి

"లేవవయ్యాపోదాం. ఏంజేసుకుంటరో జేసుకొనియ్యి ఇగ" అని లేచాడు. వెంకటేశ్వర్రావు గూడా లేచిపోబొయ్యాడు.

నర్సరాజు తన చేతిలోని కాగితాలు షావుకారుకు అందివ్వబోతుండగా వెంకన్న పరుగునవచ్చి ఆ కాగితాలు అందుకుని అడ్డం నిలువు పరపరాచింపేశాడు. షావుకారు గుండె అగినంతపనయింది. పటేలు పట్వారీలు, సాతాని రంగయ్యా శిలావిగ్రహాల్లా నిలబడిపోయారు. వెంకన్న జనంకేసితిరిగి "గిదే పంచాయితి తీర్మానం" అని "శేరిరి - నడుపురిరి" అని ఆముక్కలుగాల్లోకి ఎగరేశాడు. జనంవెళ్ళిపోతుంటే కాళ్ల కింది మట్టి గోధూళిలా అలుముకుంది. ఆధూళితెరల్లోంచి కాగితం ముక్కలు కింద